# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 30.01.2026

రాజధాని అమరావతిలో మొదలుకానున్న "బిట్స్ పిలానీ" క్యాంపస్ నిర్మాణ కార్యకలాపాలు..పూర్తైన ఒప్పందం

ప్రజారాజధాని అమరావతి ఉన్నత విద్యకు కేంద్రంగా రూపుదిద్దుకునే క్రమంలో కీలకమైన ముందడుగు పడింది. ప్రముఖ యూనివర్సిటీ అయిన Birla Institute of Technology & Science (BITS) అమరావతిలో 70.011 ఎకరాలలో తన క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. బిట్స్ సంస్థకు తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించింది. ఈ మేరకు APCRDAతో 2026 జనవరి 30న బిట్స్ సంస్థ ప్రతినిధులు భూ విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో APCRDA ఎస్టేట్స్ విభాగ జాయింట్ డైరెక్టర్ వి. డేవిడ్ రాజు, బిట్స్ పిలానీ తరపున అధీకృత ప్రతినిధిగా డిప్యూటీ రిజిస్ట్రార్ వి.వి.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు. ఈ ఒప్పందం మందడం సబ్ రిజిస్ట్రార్ సి.హెచ్. రాంబాబు సమక్షంలో జరిగింది.

కాగా బిట్స్ అమరావతి క్యాంపస్‌ను మూడు దశలుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మొదటి దశలోనే సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో అమరావతిలో క్యాంపస్ పనులు ప్రారంభించనున్నామన్నారు. ఆధునిక మౌలిక వసతులతో కూడిన స్మార్ట్ భవనాలు, కృత్రిమ మేధ ఆధారిత సేవలు, ఆధునిక బోధన పద్ధతులు, పర్యావరణహిత నిర్మాణాలతో ఈ క్యాంపస్‌ను కొత్త తరం విజ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కాగా 2027 నుంచి అమరావతి క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రవేశాలు లభించేలా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. దశలవారీగా పదివేల మంది విద్యార్థులు అమరావతి బిట్స్ క్యాంపస్‌లో విద్యను అభ్యసించేలా ప్రణాళికాయుతంగా కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు.

అమరావతిలో బిట్స్ క్యాంపస్ ద్వారా వందలాది మంది అధ్యాపకులు, సిబ్బంది, సాంకేతిక & అనుబంధ రంగాల వారికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. అలాగే స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభించి, రాజధానిలో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి అవకాశాలు విరివిగా పెరగనున్నాయి.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA),

**Office of the Commissioner,**
5th Floor, Rayapudi Post, Thullur Mandal, Amaravati – 522237

**Press Release**
Date: 30.01.2026

**BITS Pilani to establish Amaravati Campus, Reinforcing Amaravati's Emergence as a Premier Higher Education Hub**

As part of the ongoing development of Amaravati as the State Capital and a centre of excellence for higher education, Birla Institute of Technology and Science (BITS) Pilani, a premier deemed university, has registered 70.011 acres of land in Mandadam and Venkatapalem villages of Thullur Mandal for establishing its state-of-the-art Amaravati Campus.

BITS Pilani has proposed to develop the Amaravati Campus in three phases, with an initial investment of approximately ₹1,000 crore in the first phase. The campus will feature iconic architectural structures, smart infrastructure, AI-powered services, immersive learning tools, and sustainable modular designs, positioning it as a next-generation innovation and learning hub. At full capacity, the Amaravati Campus is expected to accommodate around 10,000 students in a phased manner, with commencement of student intake proposed by 2027.

This initiative is anticipated to generate employment opportunities for hundreds of faculty members, supporting staff, and ancillary personnel across academic, administrative, research, and technical domains, while also fostering skill development and regional economic growth.

The Amaravati Campus will complement BITS Pilani's existing campuses at Pilani, Goa, Hyderabad, Dubai, and Mumbai, further strengthening its national and global academic footprint. The institution's presence in Amaravati is expected to significantly enhance the region's higher education ecosystem and attract students, researchers, and innovators from across the country and abroad.

In this regard, the land sale agreement with APCRDA was formally registered on 30 January 2026 between Mr. V. David Raju, Joint Director, APCRDA, and Mr. V. V. S. N. Murthy, Deputy Registrar and authorised representative of BITS Pilani, by Mr. Ch. Rambabu, Sub-Registrar.

This development reflects BITS Pilani's strong commitment to the Amaravati region and reinforces growing institutional confidence in Amaravati's potential to emerge as a major educational and knowledge hub for the State Capital.

**Commissioner's Office,**
**APCRDA**

# రాజధానిలో బిట్స్ అమరావతి

- మందడం-వెంకటపాలెంలో 70 ఎకరాల్లో ప్రాంగణం
- పూర్తయిన భూ విక్రయ ఒప్పందం
- ప్రారంభమవుతున్న నిర్మాణ పనులు
- మూడు దశల్లో అభివృద్ధి...
  10 వేల మందికి విద్యావకాశాలు


బిట్స్ ప్రతినిధులకు ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న సీఆర్డీఏ అధికారులు

గుంటూరు, జనవరి 30(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో మరో ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ కొలువు తీరబోతోంది. బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(బీఐటీఎస్) అమరావతిలో 70.011 ఎకరాల్లో ప్రాంగణాన్ని ఏర్పాటు చేయబోతోంది. బిట్స్‌కు తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెంలో రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించింది. ఈ మేరకు ఏపీసీఆర్డీఏతో శుక్రవారం బిట్స్ ప్రతినిధులు భూ విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో ఏపీసీఆర్డీఏ ఎస్టేట్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ వీ.డేవిడ్ రాజు, బిట్స్ పిలానీ ప్రతినిధిగా డిప్యూటీ రిజిస్ట్రార్ వీవీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు. మందడం సబ్ రిజిస్ట్రార్ సి.హెచ్. రాంబాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. సంస్థ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. 'బిట్స్ అమరావతి క్యాంపస్‌ను మూడు దశల్లో అభివృద్ధి చేస్తాం. మొదటి దశలోనే సుమారు రూ.1,000 కోట్ల పెట్టుబడితో క్యాంపస్ పనులు ప్రారంభిస్తున్నాం. ఆధునిక మౌలిక వసతులతో కూడిన స్మార్ట్ భవనాలు, కృత్రిమ మేధ ఆధారిత సేవలు, ఆధునిక బోధన పద్ధతులు, పర్యావరణహిత నిర్మాణాలతో ఈ క్యాంపస్‌ను కొత్తతరం విజ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 2027 నుంచి అమరావతి క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రవేశాలు లభించేలా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తాం. దశలవారీగా 10,000 మంది విద్యార్థులు అమరావతి బిట్స్‌లో విద్యను అభ్యసించేలా ప్రణాళికాయుతంగా కార్యకలాపాలు నిర్వహిస్తాం. ఈ క్యాంపస్ ద్వారా వందలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని వారు తెలిపారు.